**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.20-08-2020న గురువారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/64- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో సెక్షన్ నందు కమీషనర్ గారి ఉత్తర్వుల ననుసరించి డేటా ఎంట్రీ ఆపరేటర్ ను 6 నెలలు కాలానికి మంజూరు చేసెను, ఈ కాలపరిమితి ది.30-06-2020 నాటికి ముగిసినందు వలన, అధికారుల ఆదేశముల మేరకు ప్రస్తుతం డేటా ఎంట్రీ ఆపరేటర్ సేవలను ఒక సంవత్సర కాలము అవసరమైయున్నందున, ఒక సంవత్సరకాలంపాటు వినియోగించుకొనుటకు అంచనాలను G.O. Rt. No.30, Dated: 18-01-2019 ను అనుసరించి ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| **క్రమ సంఖ్య** | **సిబ్బంది** | **ఒక సంవత్సరం వరకు 01-07-2020 నుండి 30-06-2021** | **నెలకు నిర్ణయించబడిన వేతనం రూ.** | **అంచనా మొత్తము** |
|---|---|---|---|---|
| 1 | డేటా ఎంట్రీ ఆపరేటర్ | 1 నెం x 12 **నెలలు** = 12 **పని నెలలు** | 15,000.00 | 1,80,000.00 |
| | | | | **1,80,000.00** |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 5,850.00 |
| Add ప్రోవిడెంటు ఫండ్ @ 13.00% | | | | 23,400.00 |
| కాంట్రాక్టర్ ప్రీమియం @ 5.00% | | | | 9,000.00 |
| **మొత్తము** | | | | **2,18,250.00** |
| **లేక మొత్తము** | | | | **2,19.000.00** |

కావున పైన పేర్కొనబడిన అంచనా ప్రకారము ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ను 12 నెలలు పాటు అనగా 01-07-2020 నుండి 30-06-2021 వరకు వినియోగించుటకు అంచనా వ్యయం రూ.2,19,000/- లను మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.
(Rc. V2-114338/2020)

2/65- విజయవాడ నగరపాలక సంస్థ 29వ డివిజన్ నందు కొండ బడి ముందు భాగమున వున్న కొండ ప్రాంతములోని రిటైనింగ్ గోడ భారీ వర్షాల కారణముగా పడిపోయినది. దీనివలన చుట్టు పక్కల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా వున్నది మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు రిటైనింగ్ వాల్ నిర్మించుటకుగాను అంచనాలను తయారు చేయటమైనది.

ఉన్నతాధికారుల అదేశముల మేరకు "29వ డివిజన్ నందు కొండ బడి ముందు భాగమున వున్న కొండ ప్రాంతములోని రిటైనింగ్ గోడ నిర్మించుట" గాను అంచనా మొత్తము రూ.29.51 లక్షలు 2019-20 SSR ప్రకారము తయారు చేయటమైనది.

సదరు పనికి సంబధించిన అంచనాలు రూ.29.51 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుచడమైనది.

(ఆర్.సి.ఇ6-111908/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**20-08-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.20-08-2020 గురువారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.20-08-2020 గురువారం ఉదయం గం.11-00 లకు జరిగిన**

**స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/64 | ఆమోదించడమైనది. |
| 2/65 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.